# చెట్లను చుట్టాలుగా చేసుకుందాం... మంచి మర్యాదాలు చేద్దాం

ప్రకృతి పరిరక్షణతోనే..మానవళి రక్షణ

నాల్సా "నాటుమన్నది మొక్కలను.. చేయుమన్నది చెట్లను

ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో ఇంచార్జీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుగాలి నారాయణ

నిజామాబాద్ , బతుకమ్మ : చట్టాలు ఎన్ని ఉన్నా వాటిని చుట్టాలుగా మలుచుకుని మంచి మర్యాదాలు చేయాలని నిజామాబాద్ ఇంచార్జీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుగాలి నారాయణ అన్నారు. ప్రపంచం పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో మొక్కలను నాటిన అనంతరం మాట్లాడారు. పర్యావరణ హితం కోసం మొక్కలను నాటి నీటిని పోసి, మొక్కలకు రక్షణనివ్వడంలో మనుషుల మంచి మర్యాదాలు ఇమిడి ఉన్నాయని ఆయన తెలిపారు.పర్యావరణ పరిరక్షణతోనే మానవళి రక్షణగా ఉంటుందని దానిని గుర్తెరిగి మసలుకోవాలన్నారు. జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ నాల్సా మొక్కలను నాటి ప్రకృతికి తోడ్పాటును అందించమన్నదని ఆయన పేర్కొన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలను సంరక్షించి చెట్లుగా మలచాలని అవి తిరిగి పౌర సమాజానికి అన్ని రకాల మేలు చేస్తాయని అన్నారు.చెట్లను దైవాలుగా కొలుస్తామని, చెట్లను ప్రాణప్రదంగా కాపాడుకుంటే ప్రాణ వాయువులను అందిస్తాయని ఆయన అన్నారు.నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలకంఠ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను ప్రతి పౌరుడు ప్రాథమిక విధిగా బావించాలని అన్నారు. ప్రతి గల్లిని, గ్రామాన్ని చిట్టడవులుగా తయారు చేసుకోవాలని బార్ ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి



అన్నారు.జూనియర్ సివిల్ జడ్జిలు చైతన్య అంగరి,వడ్డి హరి కుమార్, పాముజుల శ్రీనివాస్ రావు , బార్ ఉపాధ్యక్షుడు ఆవుల నారాయణ రావు మొక్కలను నాటారు. కార్యక్రమంలో న్యాయవాదులు మాణిక్ రాజు, ఆశ నారాయణ, రవి ప్రసాద్,జిల్లాకోర్టు ముఖ్య పరిపాలన అధికారి గోవింద్ రావు, న్యాయసేవ సంస్థ సూపరింటెండెంట్ శైలజ రెడ్డి, జ్యూడిషియల్ ఉద్యోగులు జ్యోతి, లింగారెడ్డి, అంజల్ రెడ్డి, ఎనిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ లెవెల్‌లో ఎనిమిదో ర్యాంక్ సాధించిన విద్యార్థికి సన్మానం

ఏర్గట్ల, బతుకమ్మ : మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యమంలో ఏర్గట్ల గ్రామానికి చెందిన టీజీ ఈసీఈటి రాష్ట్ర స్థాయిలో ఎనిమిదవ ర్యాంక్ సాధించిన దొబ్బల రేష్వంత్ అనే విద్యార్థిని ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్ శాలువతో సన్మానించి సరస్వతి దేవి ఫోటోను అందజేయడం జరిగింది. ఇట్టి సందర్భంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ మాట్లాడుతూ ఏర్గట్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి నిజామాబాద్ ప్రభుత్వం పాలిటెక్నిక్ కాలేజ్ లో సీటు సంపాదించుకొని చదివి తెలంగాణ స్టేట్ లెవెల్ లో ఈసిఈటి ఎనిమిదవ ర్యాంక్ అలాగే ఏపీ స్టేట్ లెవెల్ లో ఆరవ ర్యాంక్



రావడం గొప్ప విషయమని ఏర్గట్ల గ్రామానికి చెందిన దొబ్బల రేష్వంత్ ను అభినందించడం జరిగింది. ఇకముందు రెశ్వంతును ఆదర్శముగా తీసుకొని ఏర్గట్ల గ్రామానికి పేరు తెచ్చే విధముగా ఏ రంగములో నైనా మెరిట్ సాధించినట్లయితే ప్రభుత్వ సంస్థలో కూడా చదివి బీటెక్ యూనివర్సిటీ క్యాంపస్ ఉచిత సీట్ ,ఎన్ఐటి క్యాంపస్ లో సీట్ వచ్చే అవకాశం ఉందని గుర్తు చేశారు. ఇప్పటినుండి ఏర్గట్ల మండల స్థాయి పరిధిలో ఎవరైనా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చినవారికి ప్రోత్సహించాడానికి ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని శివన్నోళ్ళ శివకుమార్ తెలిపారు. ఇట్టి కార్యక్రమములో కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్రిపల్లి లింగారెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి,ఏర్గట్ల గ్రామ ఉప సర్పంచ్ సున్నపు లక్ష్మి శ్రీనివాస్,మాజీ డిసిసి డెలికేట్ గడ్డం జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల నర్సారెడ్డి,కూరాకుల బొర్రన్న, దండేవోయిన సాయన్న, ఓర్సు రాములు,రాజారాం సహదేవ్,బద్దం ముత్యం, సంగెం ఆనంద్,ఇప్ప మల్లారెడ్డి,మునిమాణిక్యం అజయ్,ఎస్ కె సలీం, దొబ్బల రాజన్న ,తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన సమాజ నిర్మాణం కోసం క్రీడా పరికరాలు అందజేత

ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఆర్ట్ ఆఫ్ గివింగ్ సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలు, క్రీడా కార్యక్రమాలు, క్రీడా పరికరాలు అందించడం జరిగిందని జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నరసయ్య తెలిపారు. ఆర్ట్ ఆఫ్ గివింగ్ సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఘనంగా ఆర్ట్ ఆఫ్ గివింగ్ వేడుకలు నిర్వహించారన్నారు. అచ్యుత సామంత నెలకొల్పిన ఆర్ట్ ఆఫ్ గివింగ్ సంస్థ ఈ మహోద్యమానికి నేటికి 13వసంతాలు పూర్తి అయిందన్నారు. సొంతలాభం కొంతమానుకొని పొరుగువానికి సాయపడవోయ్' అన్నారు మహాకవి గురజాడ అదే స్ఫూర్తిని అణువణువునా నింపుకొన్న ఓ మంచి కార్యక్రమం 'ఆర్ట్ ఆఫ్ గివింగ్'. ప్రముఖ విద్యావేత్త, మానవతామూర్తి అచ్యుత సామంత నాణ్యత తో కూడినటువంటి వాలీబాల్ కిట్ల క్రీడాకారులకు పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు.యువతలో మానవీయ విలువలను, సేవా భావాన్ని పెంపొందించడంతో పాటు క్రీడా స్ఫూర్తి ద్వారా నాయకత్వ లక్షణాలు, సమష్టితత్వాన్ని అలవరచడమే లక్ష్యంగా ఈ ఏడాది 'షేర్ టుషైన్' నినాదం లో భాగంగా గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల్లో యువతకు, విద్యార్థులకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు.




ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంతో పాటు యువతను సానుకూల దృక్పథం వైపు నడిపించడానికి ఈ కార్యక్రమం తోడ్పడాలన్నది అచ్యుత సామంత ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన , క్రీడా శాఖ అధికారి పవన్ కుమార్ జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ దుర్గం జగన్ మోహన్ , జిల్లా జిమ్నాస్టిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి స్వామి కుమార్, జిల్లా కబడ్డీ కోచ్ మీసాల ప్రశాంత్ ,సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ సేవలు బంద్

హైదరాబాద్, బతుకమ్మ : రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో నేటి నుంచి ఓపీ సేవలు నిలిచిపోయాయి. నిబంధనలను పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వ వైద్యులు ప్రకటించారు. జీవో 38 అమలు చేయాలని ? వైద్యుల బదిలీలను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. స్పౌజ్ భార్యాభర్తలు కేటగిరీ, అనారోగ్య సమస్యలు ఉండి బదిలీల్లో ప్రాధాన్యత కోరుతున్న వారికి న్యాయం జరగడం లేదని టీజీజీడీఏ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉస్మానియా, గాంధీ, నిలోఫర్‌తో పాటు అన్ని జిల్లాల ఆసుపత్రుల్లో ఓపీ సేవలను బహిష్కరిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. అత్యవసర సర్జరీలు మినహా ముందుగా నిర్ణయించిన ఆపరేషన్లను కూడా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. తమ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సిబ్బంది సమయపాలన పాటించాలి.

ఆరోగ్య సిబ్బంది హెల్మెంట్ లేకుండా

వాహనాలు నడుపొద్దు


రిజిస్టర్లను నీటుగా మైంటైన్ చెయ్యాలి

డాక్టర్. రాజశ్రీ, డిఎం అండ్ హెచ్ ఓ



భీమ్ గల్ /వేల్పూర్, బతుకమ్మ :ఆరోగ్య సిబ్బంది విధి నిర్వహణలో ఖచ్చితంగా సమయ పాలన పాటించాలని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్. రాజశ్రీ సూచించారు. శుక్రవారం భీమ్ గల్, వేల్పూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్టాఫ్ అటెండన్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, ఫార్మసీ రిజిస్టర్, డాగ్ బీట్ రిజిస్టర్, లాబ్ రిజిస్టార్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రోజు వారి అవుట్ పేషెంట్ రిజిస్టర్ ను పరిశీలించి డైలీ ఓ పి ఎంత వస్తుందో స్టాఫ్ ను అడిగి తెల్సుకొన్నారు. ఆరోగ్యశాఖ సిబ్బంది విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత పనుల మీద వాహనాలపై వెళ్ళేటప్పుడు అందరు విధిగా హెల్మెంట్ ను వాడాలన్నారు. హెల్మెంట్ లేకుండా ఎట్టి పరిస్థితిలో బయటకి వెళ్ళద్దని సూచించారు. ఆసుపత్రి ఆవరణను తిరిగి పరిశీలించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హాస్పిటల్ ఆవరణలో డీఎం అండ్ హెచ్ ఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్. వీణ సూపర్ వైజర్ ఎస్తేరు, తబిత, స్టాఫ్ నర్స్ విజయ, కుసుమ, వేణు, లాబ్ టెక్నిషన్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.





# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల దరఖాస్తులు పరిశీలించిన ఎమ్మెల్యే



వేల్పూర్ బతుకమ్మ : వేల్పూర్ మండలానికి సంబంధించి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద కొత్తగా మంజూరు కోసం సిద్ధంగా ఉన్న 17 దరఖాస్తులను బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్ర శాంత్ రెడ్డి పరిశీలించి సంతకాలు చేశారు. శుక్రవారం ఆయన వేల్పూర్ లోని ఎమ్మెల్యే నివాసంలో దరఖాస్తులు పరిశీలించి పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే అవసరమైన సంతకాలు పూర్తిచేసి ప్రభుత్వానికి పంపించాలని తహషీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద చెక్కులు అందుకున్న ప్రతి లబ్దిదారునికి, అలాగే ప్రస్తుతం కొత్తగా మంజురు కాబోయే లబ్దిదారులకు లక్ష రూపాయల చెక్‌తో పాటు తులం బంగారం ఇవ్వాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.